

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

గురువారం, ఏప్రిల్ 23, 2026 పేజీలు :5


## ప్రయాణికుల తిప్పలు.. ప్రైవేటు

# దోపిడీ షురూ




**కొల్లాపూర్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో ఆర్టీసీ డిపో కార్మికుల సమ్మె బుధవారం రోజు మొదలయింది ఈ సమ్మె ఏ దారితీస్తుందో తెలవదు అంటున్న కార్మికులు మా డిమాండ్లను ప్రభుత్వము పరిష్కరించలేని ఎడలఈ సమ్మెను మరింత ఉధృతం అయ్యే విధంగా ఉంటుందని మాట్లాడారు. ప్రభుత్వంతో మంగళ బుధ వారాలలో ఆర్టీసీ యూనియన్లు జరిగిన చర్చలు విఫలమవడంతో కొల్లాపూర్ ఆర్టీసీ కార్మికులు




## ప్రయాణికులకు ప్రత్యామ్నాయ

# ఏర్పాట్లు చేయాలి

- సమ్మె ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తం
-సుదూర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి




## విద్యార్థుల ప్రతిభకు వేదికగా

# చదువుల పండుగ

-అట్టహాసంగా చదువుల పండగ 2.0
-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)

విద్యార్థుల ప్రతిభకు చదువుల పండగ కార్యక్రమం ఒక వేదికగా నిలిచిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో ఎఫ్ ఎల్ ఎన్ , ఎల్ ఐ పీ అమలులో మంచి పురోగతి సాధిస్తున్నాయని, ఈ నవకల్పనలు రాష్ట్ర విద్యాశాఖకు దిక్సూచిగా మారాలని ఆయన ఆకాంక్షించారు.
నారాయణపేట జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం. జిల్లా కేంద్రంలోని

# వెల్దండలో ఘోరం

హత్యగా తేలిన శ్రీనివాస్ మృతి కేసు
వాటర్ సంపులో పడిపోయినట్లు నాటకం
గొంతు నులిమి హత్యనిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



## ప్రయాణికుల తిప్పలు.. ప్రైవేటు

# దోపిడీ షురూ



ఆందోళనను మరింత తీవ్రతరం చేశారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగగా కొల్లాపూర్ బస్ డిపోలో మొత్తం బస్సులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు బస్ డిపో ముందు ధర్నా నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.ఇది ఇలా ఉంటే అదనుకో భావించిన ప్రైవేటు వాహనాలు యజమానులు ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నారు త్రిబుల్ రేట్లు ప్రయాణికుల దగ్గర వసూలు చేస్తున్నారు. అనునిత్యం కొల్లాపూర్ నుండి పెబ్బేర్ మరియు వనపర్తి హైదరాబాద్ కి వివిధ పనుల మీద వెళ్లే ప్రయాణికులు వేలల్లో ఉంటారు.కొల్లాపూర్ పెబ్బేరు వనపర్తి నాగర్ కర్నూల్ కి దగ్గరగా ఉండడంతో ఇక్కడి నుండి వ్యాపారా నిమిత్తం వెళ్లే వారికి మాత్రం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఆర్టీసీ కార్మికుల సమ్మె కారణంగా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.స్కూలుకు వెళ్లే విద్యార్థులకు కానీ జాబు లోకి వెళ్లే మహిళలు గాని పురుషులు కానీ చాలా అవస్థలు పడుతున్నట్టు వాళ్లు తెలిపారు. కొంతమంది ప్రయాణికులకు సమ్మె కారణంగా బస్సులు రావని తెలియకపోవడంతో బస్టాండ్లలో ప్రయాణికులు బస్సుల కోసం వేచి చేస్తున్నారు.కొల్లాపూర్ బస్ డిపో దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బంధవస్తు నిర్వహిస్తున్నారు ఆర్టీసీ కార్మికులు శాంతియుతంగా సమ్మె నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికుల యూనియన్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు ప్రత్యామ్నాయ

# ఏర్పాట్లు చేయాలి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సమ్మె కారణంగా సాధారణ రవాణా సేవలు దెబ్బతినే

అవకాశమున్నందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డిపో మేనేజర్ అధికారులకు స్పష్టం చేశారు.

బుధవారం నాగర్ కర్నూల్ డిపోను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఆర్టీసీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె వల్ల జిల్లాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా డిపోలో అందుబాటులో ఉన్న బస్సుల సంఖ్య, నడుస్తున్న రూట్లు, ప్రయాణికుల రద్దీ తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ మరియు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. ప్రజల ప్రయాణ సౌకర్యాలు నిరంతరంగా కొనసాగడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. సమ్మె పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజల అవసరాలు దెబ్బతినకుండా ఉండేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్యను అంచనా వేసి, ఆ మేరకు బస్సుల రాకపోకలను పెంచాలని ఆదేశించారు.అలాగే, ఆర్టీసీ సిబ్బంది సమ్మెలో పాల్గొంటున్న పరిస్థితుల్లో సేవలు నిలిచిపోకుండా ఉండేందుకు ప్రైవేటు డ్రైవర్లు, కండక్టర్లను తాత్కాలికంగానియమించాలని సూచించారు. వీరిని నియమించే సమయంలో సరైన ప్రమాణాలను పాటించడంతో పాటు, వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కూడా అధికారులకు సూచించారు.ప్రైవేటు సిబ్బంది విధుల్లో పాల్గొనే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికుల్లో భయం లేకుండా, నమ్మకంతో ప్రయాణించే వాతావరణం కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఇకపోతే, జిల్లా వ్యాప్తంగా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైతే అదనపు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ స్పందనతో సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట డిపోల నుండి ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సులు నడుపుతున్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం జిల్లా ప్రజల రవాణా అవసరాలను తీర్చేందుకు ఆర్టీసీ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కలిసి ఆర్టీసీ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం గూగుల్ మీట్ ద్వారా ఆర్టీవోలు, డీఎస్పీలు, ఆర్టీసీ డిపో మేనేజర్లు తదితర అధికారులతో జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేస్తూ, ఈ విషయాన్ని కార్మికులకు స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. కార్మికుల్లో అనవసర ఆందోళన లేకుండా సమన్వయం కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ ఆర్టీసీ డిపోల నుండి ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులను పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు వంటి వర్గాల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకొనిసమయానుకూలంగా బస్సులు నడపాలని సూచించారు.

అవసరమైతే ప్రైవేటు బస్సుల యజమానులతో సమన్వయం చేసుకుని అదనపు సర్వీసులను అందుబాటులోకి తేవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు.

డ్రైవర్ నియామక ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు లేని, పూర్తి ఆరోగ్యవంతులైన డ్రైవర్లను మాత్రమే తాత్కాలిక పద్ధతిలో నియమించాలని స్పష్టం చేశారు. ప్రయాణికుల భద్రతకు ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ....... తాత్కాలికంగా నియమితులయ్యే డ్రైవర్లు మరియు కండక్టర్లకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి భద్రత కల్పిస్తుందని హామీ ఇచ్చారు. వారు విధులు నిర్వర్తించేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీస్ శాఖ సహకరిస్తుందని, అదే సమయంలో తాత్కాలిక సిబ్బందిపై ఎవరైనా దుర్వ్యవహారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రజా రవాణా సేవలు సజావుగా సాగేందుకు శాంతి భద్రతలను కట్టుదిట్టం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# వెల్దండలో ఘోరం

కల్వకుర్తి , ఏప్రిల్ 22(ప్రజా జ్యోతి)

కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన శ్రీనివాస్ మృతి కేసును పోలీసులు ఛేదించారు. తొలుత ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా భావించిన ఈ ఘటన, విచారణలో పక్కా పథకం ప్రకారం జరిగిన హత్యగా తేలింది. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆమనగల్ మండలం పద్మశాలి కాలనీకి చెందిన బొక్క శ్రీనివాస్ (48), అతని భార్య వెంకటమ్మతో కలిసి పెద్దాపూర్ గ్రామంలో జామ, మామిడి తోటను కౌలుకు తీసుకుని పండ్ల వ్యాపారం చేస్తూ అక్కడే నివసిస్తున్నారు. ఈ నెల 13న తోట వద్ద ఉన్న శ్రీనివాస్‌ను అదే గ్రామానికి చెందిన పబ్బ చక్రవర్తి గౌడ్ మరికొందరితో కలిసి సంపు వద్దకు వచ్చాడు. ఈ సందర్భంగా తోటలోకి ఎందుకు వచ్చావని ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.దీనిని మనసులో పెట్టుకున్న చక్రవర్తి గౌడ్, సాయంత్రం శ్రీనివాస్ ఒంటరిగా తోటలోని వాటర్ సంపు వద్ద కాళ్లు కడుక్కుంటున్న సమయంలో వెనుక నుంచి వెళ్లి గొంతు నులిమి హత్య చేసి, ఘటనను ప్రమాదంగా మలిచేందుకు మృతదేహాన్ని సంపులో పడేశాడు. సాక్ష్యాలను చెరిపివేయడానికి దుస్తులు, మొబైల్ ఫోన్‌ను కూడా సంపులో వేసి అక్కడి నుంచి పరారయ్యాడు.

మరుసటి రోజు మృతదేహం లభ్యమవడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు లోతైన విచారణ చేసి హత్యకు సంబంధించిన వివరాలు ఆధారంగా నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా హత్య చేసి కేసును ఆత్మ హత్యగా మార్చి ప్రయత్నం చేసిన చక్రవర్తి గౌడ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఈ కేసును వేగంగా ఛేదించిన వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్ఐ కురుమూర్తి మరియు సిబ్బందిని ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్, డీఎస్పీ వెంకట్ రెడ్డి అభినందించారు.

## విద్యార్థుల ప్రతిభకు వేదికగా చదువుల పండుగ

గాయత్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన “చదువుల పండుగ 2.0” కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథిగా హాజరై సరస్వతీ మాత చిత్రపటానికి పూజలు నిర్వహించి, జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెండు మూడేళ్ల కృషికి ఫలితం ఈ చదువుల పండగ 2.0. కార్యక్రమం అన్నారు.

తాను రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పుడు నారాయణ పేట జిల్లాలో కొనసాగే విద్యా అభివృద్ధికి చేసున్న వినూత్న కార్యక్రమాల గురించి విన్నానని, తర్వాత కలెక్టర్లు కోయ శ్రీహర్ష, సిక్తా పట్నాయక్ లు జిల్లాలో విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు తలచుకుంటే ఏదైనా సాధించగలరని ఆయన తెలిపారు. భవిష్యత్తు విద్యార్థులది అన్నారు. కొత్త కొత్త ఆలోచనలతో జిల్లా, రాష్ట్రం, దేశానికి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు. విద్యతోనే నవ సమాజం నిర్మాణం సాధ్యమన్నారు. ఇప్పటి వరకు తాను కలెక్టర్ గా చేసిన మూడు జిల్లాల లో ఇలాంటి విద్యా కార్యక్రమాలను చూడలేదని చెప్పారు. సమయం లేక మిగతా అన్ని ప్రదర్శనలు చూడలేక పోతున్నానని, కానీ అన్నింటిని రికార్డు చేసి తనకు పంపిస్తే తప్పకుండా చూస్తానని కలెక్టర్ విద్యా శాఖ అధికారులకు సూచించారు. అంతకు ముందు కలెక్టర్ ప్రతీక్ జైన్ స్టాళ్లను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ప్రతి స్టాల్‌ను పరిశీలించి, రీడింగ్, స్పెల్-బీ, క్విజ్, గణితం వంటి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యా అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని పేర్కొన్నారు.కాగా ఈ కార్యక్రమం విద్యార్థులలో అభ్యాసంపై ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీయడానికి ఒక సమర్థ వేదికగా నిలిచింది.

మండల స్థాయి పోటీల్లో విజేతలైన 3, 4, 5, 6, 7 తరగతుల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన తెలుగు, ఆంగ్లం, గణితం పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అదనంగా 6 మరియు 7 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో కూడా విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొన్నారు.

రాష్ట్రంలోనే మొదటిసారి వినూత్న పోటీలు

విద్యార్థులు ఎఫ్ఎల్ఎన్ ( ఎఫ్ ఎల్ ఎన్) సామర్థ్యాలకు అదనంగా ఎల్బీ ( ఎల్బి) రీడింగ్, కాంప్రహెన్షన్, రైటింగ్, మెమరీ టెక్నిక్స్, వేదిక్ మ్యాథమెటిక్స్ వంటి అంశాలపై పోటీలను నిర్వహించడం రాష్ట్రంలోనే ఇదే మొదటిసారి కావడం విశేషం.

ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోస్) తమ విద్యా కార్యక్రమాలను ప్రదర్శిస్తూ ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశాయి. బోష్ ( పోస్ట్) సంస్థ సి ఎస్ ఆర్ సహకారంతో అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి.


స్వతః ఫౌండేషన్ వారు ఆర్థిక అవగాహన కార్యక్రమాలను, ఇంక్వి-ల్యాబ్ సంస్థ టి మేకర్స్ స్పేసీ మరియు అటల్ ట్రైనింగ్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల ఆవిష్కరణలను ప్రదర్శించింది.

డిజిటల్ ఈక్విటీ సంస్థ డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను, ఫ్యూచర్‌డాట్స్ సంస్థ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలను పరిచయం చేసింది. ఆలోకిట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన యంగ్ ఒరేటర్స్ క్లబ్ (వై ఓ సి) ప్రదర్శనలో విద్యార్థులు తమ ఆంగ్ల నైపుణ్యాలను అద్భుతంగా చూపించారు.

అంతకు ముందు జిల్లా విద్యా ప్రగతిపై జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎం. గోవింద రాజు మాట్లాడుతూ, సీక్రెట్ రాష్ట్ర స్థాయి సర్వేలో నారాయణపేట జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ పనితీరులో రాష్ట్రంలో టాప్ 5 జిల్లాల్లో స్థానం సంపాదించిందని తెలిపారు.

అలాగే ప్రక / నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో జిల్లాను రీజనింగ్ డిస్టిక్ గా గుర్తించారని వెల్లడించారు.

ఉన్నత పాఠశాల స్థాయిలో అమలు చేస్తున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, వీటిని మరింత పద్ధతిగా, పకడ్బందీగా అమలు చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉన్నామని డీఈఓ తెలిపారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు నాగార్జున, శ్రీనివాస్, సైన్స్ అధికారి భాను ప్రకాష్, తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు , స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సెక్టోరల్ అధికారులు, మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉపాధి కూలీలకు,వేసవి ఎండ తీవ్రతకు అదనంగా 50 శాతం కూలిని పెంచి ఇవ్వాలి కనీస సౌకర్యాలు కల్పించాలి

**ఏఐపి కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్.**

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలను రక్షణ చెల్లించాలి 200 పని దినాలకు పెంచి రోజు కూలి ఆరు వందల రూపాయలు చెల్లించాలనీ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐపి కేఎంఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు .ఏఐపీకె ఎంఎస్ నారాయణపేట జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కేంద్రంలోని భగత్సింగ్ భవన్ లో జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీర్మాలను చర్చించి ఆమోదించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హాజరైనారు. ఎంఎన్ ఆర్ ఇ జి ఎస్ పథకాన్ని పేరు మార్చి, కెవిబిజి రాంజీ పేరు మార్చి నిధులు తగ్గించడం సరైనది.125 పని దినాలకు పెంచడం కాదు 200 దినాలకు పెంచాలని డిమాండ్ చేశారు రోజువారి కూలీ 600 రూపాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచకుండాకేటాయించకుండా పేరు మార్చి కొత్త పథకం చెప్పడం కూలీలను మోస గిశీ చడమే అన్నారు. గత నెలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోరాష్ట్ర మహాసభలు విజయవంతంగా జరిగాయన్నారు రాష్ట్ర కమిటీ తీర్మానాలను జిల్లా కార్యవర్గశీలో అమలుకై,చర్చించడం అయినది అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు, రెక్కాడితేగాని డొక్కనిండని శ్రమజీవుల కై ఎలాంటి జీవన భద్రత లేదన్నారు, వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న కూలీలకు,వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టాన్ని అమలు చేయాలని, వ్యవసాయ కార్మికుల కోసంజీవన భద్రతకై పెన్షన్ జీవిత భీమా, వర్తింపజేయాలని డిమాండ్ పై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టనున్నమని



పేర్కొన్నారు. దేశంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నారని యాంత్రికరణ పెరగటంతో కూలీలకు పని స్థానికంగా దొరకడం కష్టమైందన్నారు. వ్యవసాయ పనులు వదిలివేసి పట్టణాలకు వలస వెళుతున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు నాలుగు రెట్లు పెరగడమే వ్యవసాయ ఆటంకం కాదన్నారు .రైతులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో రైతాంగం దిక్కుతోచటం లేక ఆత్మహత్యలకు పాల్పడడం జరుగుతుందన్నారు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కాగితాలకే పరిమితమైందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హామీ గాలికి ఎగిరిపోయిందన్నారు మొదటి విడతలో కొంతమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రెండున్నర లక్షల మందికి ఆశలు నీరుగాడ్చిందన్నారు. నిరుపేదలకు ఎల్లో పెన్షన్లు రేషన్ కార్డు అర్హులైన వారందరికీ తక్షణమే ఇవ్వాలని ,. 6 గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 25న మండల 27న జిల్లా స్థాయిలో ఆందోళనలు చేపట్టనున్నమన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రాములు జిల్లా సహాయ కార్యదర్శి , హాజీ మలంగ్ 'కే మల్లేస్, జిల్లా కోశాధికారి వై రాజు; హనుమంతు ఎల్లప్ప ఇస్మాయిల్ ,నరసింహ, అంజప్ప, బాలు వెంకటయ్య లు పాల్గొన్నారు.

# సోమశిల గ్రామం లో ఎన్ఎస్ స్పెషల్ క్యాంప్ నేటితో ముగిసింది




**కొల్లాపూర్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు సోమశిలలో ఉన్నటువంటి పలు అంశాలు గురించి సర్పంచి కాటం వెంకటలక్ష్మి గారికి తెలియజేయడం జరిగింది దానికి వారు అభినందించి ఈ కార్యక్రమాలను అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ సంతోష సమయంలో సర్పంచ్ కాటం వెంకటలక్ష్మి గారు టూరిజం బోర్డ్ ను విద్యార్థులకు ఏర్పాటు చేసి విద్యార్థుల పాటు విహారయాత్ర ఏర్పాటు చేశారు అందుకుగాను విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ముగింపు సందర్భంలో కళాశాల చైర్మన్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ మార్కా పోలోనియస్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వెంకట్ స్వామి గారురిటైర్డ్ ఆర్మీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్, డాక్టర్ పుట్ట శ్రీనివాస్, డాక్టర్ సురేందర్, డాక్టర్ రవీందర్ ,అనిల్, డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ దేవరాజ్ ,డాక్టర్ సదానందం, డాక్టర్ సాయిలు, అర్జున్ , సైమన్ శ్రీనివాస్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు





## -ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం తెల్కపల్లి మండలం రాకొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మాజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని విడతల వారిగా ప్రతి లబ్ది దారునుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.అనంతరం నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని ప్రారంభించారు.అనంతరం నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ) ఉ జూనియర్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి కీలకమైన నూతన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామన్నారు.అనంతరం గ్రామ మహిళా సంఘం నూతన



భవనం మరియు అంగన్వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో తెల్కపల్లి మండల అధ్యక్షుడు బంద పర్వతాలు,సర్పంచ్ స్వామి,ఉప సర్పంచ్ రామ కృష్ణ,మాజీ ఎంపీటీసీ శివా రెడ్డి,డీసీసీ జనరల్ సెక్రటరీ వెంకటయ్య గౌడ్, నరేందర్ గౌడ్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

**చిన్నంబావి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ బీఆర్ఎస్ నాయకులు అయ్యవారిపల్లి గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో సేవలందిస్తూ పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయుడు బచ్చలకూర స్వామినాథ్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగ. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయ గౌడ్, సంపంగి మద్దిలేటి, సంకటి మద్దిలేటి, ఉగ్ర నరసింహ, మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య తదితరులు పాల్గొని స్వామినాథ్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక బాధ్యత అని అన్నారు.అయ్యవారిపల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన స్వామినాథ్ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసి, గ్రామస్థుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించే ఉపాధ్యాయులే నిజమైన సమాజ నిర్మాతలని పేర్కొంటూ, స్వామినాథ్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం కూడా తన అనుభవాన్ని సమాజ సేవకు వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డేగ శేఖర్ యాదవ్ తగరం నాగరాజు, బాలకిష్టి, గోపాల్, జయరాములు, శివకృష్ణ, నాగరాజు, విష్ణు, సింకిశాల పాండు, అపోలో కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమ్మెతో ప్రైవేట్ వాహనాలకు పెరిగిన రద్దీ

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని చెప్పి చేపట్టిన సమ్మె కారణంగా నారాయణపేట డిపో దగ్గర ప్రయాణికులకు విద్యార్థులకు బస్సులు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు, దాంతో ప్రైవేట్ వాహనాలు బస్టాండ్ ముందు ఆపిన ప్రైవేటు వాహనాలు దాంతో ప్రయాణికులు విద్యార్థులను ఎక్కించుకుంటున్నారు, సమ్మె కారణంగా ఉదయం నుంచి పెద్ద ఎత్తున డిపోకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు, మధ్యాహ్నం తర్వాత పోలీసుల సహాయంతో ఒకటి రెండు మూడు బస్సులను మహబూబ్నగర్ హైదరాబాద్ ప్రాంతాలకు ప్రారంభించారు,

15



# యంనోనిపల్లి గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ బండారు ఉత్సవం





**ధన్వాడ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం యంనోనిపల్లి గ్రామంలో గోటూరు కులస్తుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండారు ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు ఐదేళ్లకొకసారి నిర్వహించే ఈ ఉత్సవాలకు గ్రామస్థులు బంధువులు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు

ముందుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్థలంలో ఎల్లమ్మ అమ్మవారి సాక వద్ద పూజారి మల్లప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారికి గొర్రెలు మేకపోతులను బలిచ్చి సంప్రదాయాలను కొనసాగించారు తరువాత గోటూరు బన్నేనోళ్లకు చెందిన 33 కుటుంబాల కుర్వ కులస్తులపై బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు బండారును ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఉత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

అనంతరం అతిథులకు వారి వారి ఇళ్ల వద్ద భోజనాలను ఏర్పాటు చేశారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ నాగేష్ ఉప సర్పంచ్ సిద్దప్ప కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావాలి నరహరి మాజీ సర్పంచ్ భారతి సచిన్ ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్ ముదిరాజ్ పూజారి మల్లప్పతో పాటు రాజు ఎల్లప్ప, చిన్న రాజప్ప కాశీనాథ్ రెడ్డి కుర్మయ్య అశోక్ శ్రీనివాస్ రాములు సిద్ధప్ప బీరప్ప తదితరులు పాల్గొన్నారు

# 4 వ వాపూలే అంబేడ్కర్ జాతర వాల్ పోస్టర్ విడుదల

## జిల్లా ఎస్పీ వినీత్



**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రం ఎస్పీ ఆఫీసులో నారాయణపేట జిల్లా పూలే అంబేద్కర్ జాతర వాల్ పోస్టర్ ఎస్పీ వినీత్ ఐపీఎస్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పూలే అంబేద్కర్ జాతర అధ్యక్షులు మహేష్, పూలే అంబేద్కర్ జాతర మహిళా విభాగం అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, నారాయణపేట జిల్లా పూలే జాతర అంబేద్కర్ జిల్లా నాయకులు రమేష్ ,మాధవ్ ,సోపి, హనుమంతు, ప్రభు, వినోద్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి మన తల్లి - కాపాడుకుందాం మనమే”

**పచ్చని నేలే మన భవిత - ధరిత్రిని ప్రేమిద్దాం**
**ఒక్క భూమి, ఒక్క అవకాశం - ధరిత్రి దినోత్సవం 2026**
**నేల తల్లికి మొక్కుదాం - చెట్టు నాటి నిలుపుదాం ధరిత్రి దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్**

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

బుధవారము రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఘనంగా ధరిత్రి దినోత్సవం నిర్వహించుకొని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్ మరియు ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూధరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక కార్యక్రమం. 1970 లో మొదటి ధరిత్రి దినోత్సవం జరుపుకున్నారు.పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం అమెరికా రాజకీయవేత్త గేలార్డ్ నెల్సన్ మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అనుకున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ, ఒక వార్తాపత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్



22న మొదటి ధ రిత్రీ దినోత్సవం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేందుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారంభమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచవ్యాపితమైంది. ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్‌వర్క్ ఏర్పడింది. తెలియజేశారు ఎర్త్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖను పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారులు హెచ్ భాను ప్రకాష్ నిర్మల లక్ష్మణ్ నరసింహ శ్రీదేవి మంగళ ప్రతాప్ రఘురాం రెడ్డి సాయి కిరణ్ వెంకటేష్ పాల్గొన్నారు

# భూమి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -డిఇఓ ఏ.రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

భూమిని కాపాడటం,విద్యార్థుల్లో పర్యావరణ అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని భూమి మన ఏకైక నివాసమని,అది గాలి,నీరు,ఆహారం వంటి జీవనాధారాలను అందిస్తుందని దాని రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా విధ్యాధికారి రమేష్ కుమార్ అన్నారు.ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా "పర్యావరణాన్ని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించుకోవడమే"అనే నినాదంతో విద్యార్థులచే సైకిల్ ర్యాలీ చేపట్టి ప్రజల్లో చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ

పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి కర్తవ్యమని ముఖ్యంగా విద్యార్థులు చిన్న వయస్సులోనే పర్యావరణ విలువలను అలవర్చుకొని వాటిని సమాజం లోకి తీసుకెళ్లి ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు.భూతల్లి సంరక్షణ కోసం చెట్ల పెంపకం,ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం,నీటి వనరుల సంరక్షణ చర్యలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని,పర్యావరణాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు.ముఖ్యంగా రైతులు తమ పంట పొలాల్లో వినియోగించే ఎరువుల వాడకాన్ని తగ్గించాలని,ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని గుర్తు చేసి ఎరువుల వాడకం వల్ల కలిగే అనర్థాలను భూమి తన ఉనికిని కోల్పోతుందని,పుడమి సంరక్షణ చర్యలను ఓ ఉద్యమంగా చేపడితేనే భావితరాల మనుగడ సాధ్యమవుతుందని,మనుషుల మితిమీరిన అవసరాలు,అనాలోచిత చర్యలతో భూమి తన జీవాన్ని కోల్పోతున్నదని,దీంతో ప్రాణికోటికి నష్టం జరుగుతుందని,ప్లాస్టిక్‌తో పుడమి ఉనికి ప్రమాదంలో పడిందని అన్నారు.సైకిల్ ర్యాలీలో విద్యార్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ నినాదాలు చేస్తూ పట్టణ ప్రజలలో చైతన్యం కలిగించారు.అనంతరం పుడమితల్లి సంరక్షణఅవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కురుమయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు,అకాడమిక్ మానిటరింగ్ అధికారి కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణే ప్రాణ రక్షణ

వనపర్తి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం తమ బాధ్యతగా తీసుకోవాలని ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ పిలుపునిచ్చారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (ఆర్డీఎస్) ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఎస్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ, జాతీయ అటవీ విధానం ప్రకారం పర్యావరణంలో 33 శాతం అటవీ విస్తీర్ణం ఉండాల్సి ఉండగా, దేశంలో ప్రస్తుతం కేవలం 21.7 శాతం మాత్రమే ఉందని తెలిపారు. తెలంగాణలో 24.3 శాతం అటవీ విస్తీర్ణం ఉందన్నారు. అడవులు తగ్గిపోవడం వల్ల వాతావరణంలో ఆక్సిజన్ స్థాయి తగ్గి ఉష్ణోగ్రతలు పెరిగి గ్లోబల్ వార్మింగ్ పెరుగుతోందని, దీనివల్ల హిమానీనదాలు కరిగి సముద్ర మట్టాలు పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం తమ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల నిస్సారమై, పంట దిగుబడులు తగ్గుతున్నాయని, ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయని చెప్పారు. సేంద్రియ ఎరువులతో ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చని సూచించారు. అభివృద్ధి పేరిట అడవుల నరికి గనుల త్రవ్వకాలు పెరగడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, వర్షపాతం తగ్గి కరవులు సంభవించే అవకాశముందని తెలిపారు. సాహిత్య కళా వేదికకు చెందిన గంధం నాగరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్సి) వనపర్తి అడ్మినిస్ట్రేటర్ కె. కవిత, ఆర్డీఎస్ స్పీకర్ ఎం. శ్రీలక్ష్మి, విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం, ప్రకృతి వనరుల సంరక్షణపై అవగాహన కల్పించారు.



# రంగాపూర్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**వంగూర్ ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి)**

నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం పరిధిలోని రంగాపూర్ గ్రామంలో బుధవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు , డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు.రైతులు తాము పండించిన ప్రతి గింజకు సరైన మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) కేంద్రాల్లోనే తమ పంటను అమ్ముకోవాలని ఎమ్మెల్యే కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన ఆదేశించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రంగాపూర్ సర్పంచ్ క్యామ మల్లయ్య, పిఎసిఎస్ సీఈవో విష్ణుమూర్తి, వంగూరు మండల ఏవో ప్రియదర్శినిస్థానిక సర్పంచులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.




# సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

### దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి బ్యూరో):**

మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వికలాంగుల కో-ఆపరేటివ్ కార్పొరేషన్ సహకారంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం బుధవారం మెట్టుగడ్డలోని శిశు గృహ (స్టేట్ హోమ్) కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, టీజీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అర్హత కలిగిన దివ్యాంగులకు స్కూటీలు, ట్రై సైకిళ్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, వినికిడి మరియు చూపు లోపం ఉన్న వారికి అవసరమైన ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత మూడు సంవత్సరాల్లో రూ.150 కోట్లను కేటాయించిందని చెప్పారు. రాబోయే బడ్జెట్‌లో దివ్యాంగుల శాఖకు ప్రత్యేక నిధులు కేటాయించే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లో 4% ఉద్యోగ రిజర్వేషన్, వివిధ పథకాలలో 5% రిజర్వేషన్ అమలుకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. దివ్యాంగుల వివాహాలకు ప్రోత్సాహకంగా రూ.2 లక్షలు, దివ్యాంగులు--సకలాంగుల వివాహానికి రూ.1 లక్ష సహాయం అందిస్తున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగులకు అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓలను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. సహాయ ఉపకరణాలు అందుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో దివ్యాంగులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లూయిస్ బ్రెయిలీ విగ్రహ స్థాపనకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అధికారి ఇందిరా మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన న్యాయ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. డీఆర్‌డీఓ అధికారి నర్సింహులు సదరం, యూడీఐడీ కార్డుల్లో అవకతవకలు నివారించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను దివ్యాంగులకు చేరవేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, దివ్యాంగుల సంఘ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికులకు సంపూర్ణ మద్దతు

### -- బిజెపి రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ

అచ్చంపేట ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి )

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ అన్నారు.ఆర్టీసీ అచ్చంపేట జేఏసీ చైర్మన్ జంగిరెడ్డి కో కన్వీనర్లు చంద్రయ్య ,వెంకటయ్య నాగయ్య గౌడ్ వెంకటేష్ , బాలాజీ ,యాదమ్మ పద్మ రజిత శోభ మరియు జేఏసీనాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆందోళనలో వందలాదిమంది కార్మికులు పాల్గొన్నారు. సమ్మెకు మద్దతుగా బిజెపి నాయకులు బీజేపీ నేత మండికారి బాలాజీ,రంగినేని రవీంద్రరావు, బయ్య రాజు సమ్మె పెద్ద కు చేరుకొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండికారి బాలాజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రేవంత్ సర్కారు కూడా ఆర్టీసి కార్మికులను వంచించిందని బాలాజీ అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు క్రియాశీలక పాత్ర పోషించారని తెలంగాణ సాధనలో వీరి పాత్ర చారిత్రాత్మకమని బాలాజీ అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ వీరిని మోసం చేయడమే కాకుండా ఏ కార్మిక సంఘాలను వాడుకున్నాడో ఆ సంఘాలను చాలా దుర్మార్గంగా రద్దు చేశారని బాలాజీ ఆరోపించారు. ప్రభుత్వం చివరి సమయంలో ప్రభుత్వంలో విలీనం చేస్తానని మాట ఇచ్చి తప్పారని బాలాజీ అన్నారు. రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు నేను కేసీఆర్ లాగా కాదు మీ డిమాండ్లు నెరవేర్చి కార్మిక సంఘాలను పునరుద్ధరిస్తానని చెప్పి నేడు మాట తప్పారని బాలాజీ అన్నారు. బస్సులు బంధు కావడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని బాలాజీ అన్నారు. ఒక ప్రక్క ఎండలు తీవ్రంగా మండిపోతావుంటే మరోప్రక్క ఈ కాంగ్రెస్ సర్కారు ప్రజలను కార్మికులను పట్టించుకోకపోవడం అత్యంత దుర్మార్గమని అన్నారు. హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం కాంగ్రెస్ పార్టీకే అలవాటేనని బాలాజీ అన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు కాలయాపన చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారి డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమింప జేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు జేఏసీ నాయకులు బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**వంగూరు ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా వెటర్నరీ డాక్టర్ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గాలికుంటు వ్యాధి సోకక ముందే నివారణ చర్యలు చేపట్టడం మంచిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖలీల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలో మొక్కలను కాపాడాలి - ఎంపీవో



**కొల్లాపూర్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న జటప్రోలు గ్రామంలో నర్సరీలను పరిశీలించిన ఎంపీఓ. నాటిన మొక్కలకు నీళ్లు పోసి పెరిగే మొక్కలను ఎదుగుదలగా చూసుకోవాలి అని బుధవారం రోజు గ్రామపంచాయతీ సిబ్బంది తో మాట్లాడారు. ఎండలు తీవ్రత ఎక్కువ ఉండడం వలన. ఉదయం సాయంత్రం మూడు పూటలు తప్పనిసరిగా మొక్కలకు నీళ్లు అందించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి వివరించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని గ్రామపంచాయతీ సిబ్బందికి హెచ్చరించారు. కార్యక్రమంలో. సర్పంచ్ పద్మ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ గురుకుల పాఠశాల తనిఖీ చేసిన జెడ్పీపీ సీఈఓ

### విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

జడ్చర్ల టౌన్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి ): సంక్షేమ వారోత్సవాలు మరియు "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా జెడ్పీపీ సీఈఓ ఎస్. వెంకట్ రెడ్డి జడ్చర్ల మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తతండ, పోచమ్మగడ్డ తండ గ్రామాల్లోని మెయిన్ ఎస్టీ గురుకులం (గర్ల్స్) పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి చదువు, వసతి, ఆహార సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు, పారిశుధ్య సౌకర్యాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి విద్యార్థులందరికీ పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సు విషయంలో రాజీపడకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని సిబ్బందికి స్పష్టం చేశారు.



# పర్యావరణ సమతుల్యతకు చెట్లు కీలకం

- నీరు--గాలి--భూమి సంరక్షణపై విద్యార్థులకు సందేశం
- వనిత జ్యోతి ఆధ్వర్యంలో ఎర్త్ డే అవగాహన కార్యక్రమం




వనపర్తి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని, పర్యావరణ సమతుల్యతకు అవి కీలకమని వనిత జ్యోతి మహిళా సంఘం చీఫ్ ఫంక్షనరీ డాక్టర్ ఏకే ఖమర్ రహమాన్ తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వనిత జ్యోతి మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ భూదినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి, గాలి, నీటి పరిరక్షణపై విద్యార్థులకు వివరణ ఇచ్చారు. వర్షపు నీటిని ఆనకట్టలు, చెరువులు, ఇంకుడు గుంతల ద్వారా నిల్వ చేసుకోవాలని, ప్రతి చినుకును సంరక్షించాలని సూచించారు. నీటి వృథాను నివారించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అలాగే గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు చెట్లను విస్తృతంగా నాటాలని పిలుపునిచ్చారు. వనిత జ్యోతి మహిళా సంఘం చీఫ్ ఫంక్షనరీ డాక్టర్ ఏకే ఖమర్ రహమాన్ మాట్లాడుతూ, చెట్లు కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకొని ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని, పర్యావరణ సమతుల్యతకు అవి కీలకమని తెలిపారు. గత కొన్ని దశాబ్దాల్లో పర్యావరణంలో వచ్చిన మార్పులు మానవ జీవనానికి ముప్పుగా మారాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాటలు, పద్యాల ద్వారా పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఇంటిలో చెట్లు పెంచడం, సామాజిక వనాల అభివృద్ధి, అడవుల సంరక్షణపై వక్తలు దృష్టి సారించారు. భూమి, నీరు, అడవులను కాపాడితేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోళ్ల వెంకటేష్, వడ్డేమాన్ రాజా రాంప్రకాష్, గంధం గట్టయ్య, ఖాదర్ బాషా, రతన్ నాయక్, బాలేమియా, నందిమల్ల నాగరాజు, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- కరెంట్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయంటూ బీఆర్ఎస్ ఆగ్రహం



మహమ్మదాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి ): రైతులు, ఉపాధి హామీ కూలీలకు కనీస అవసరాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. బుధవారం ఎలుక చెరువు తండ గ్రామపంచాయతీలో చెరువు పూడిక తీయిస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన వారు కూలీలకు త్రాగునీరు, టెంట్, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటి కనీస సౌకర్యాలు అందుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అయితే తమకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని కూలీలు వెల్లడించారు. పర్యటనలో భాగంగా సంచర్ల గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గతంలో 24 గంటల కరెంట్ అందుబాటులో ఉండేదని, ప్రస్తుతం 12--13 గంటలు కూడా సరైన విధంగా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో ఎండిపోవడం వల్ల నష్టపోయామని తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్, సీనియర్ నాయకుడు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు చేసిన పనికి తగిన పారితోషికం చెల్లించకపోవడం అన్యాయమన్నారు. గత ప్రభుత్వంలో 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేదని, ప్రస్తుతం కనీసం 12 గంటలు కూడా సక్రమంగా అందించడం లేదని విమర్శించారు. రైతులు, కూలీలు సహా అన్ని వర్గాల ప్రజలను ప్రభుత్వం నిరాశపరిచిందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమ్లా నాయక్, మాజీ సర్పంచ్ గీత పాండు, అశోక్ రెడ్డి, తిరుమల రెడ్డి, సూర్య నాయక్, భీ రాజు, కేశవులు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సేవలకు అడ్డంకులు సృష్టిస్తే కఠిన చర్యలు

- ప్రజా రవాణా భద్రతకు పోలీసుల కట్టుదిట్టమైన ఏర్పాట్లు



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి బ్యూరో): ఆర్టీసీ ఉద్యోగుల సమ్మె నేపథ్యంలో ప్రైవేట్ బస్సులు నడుపుతున్న డ్రైవర్లు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. అవసరమైన భద్రతా చర్యలు పోలీసు శాఖ తరఫున చేపట్టబడుతున్నాయని, డ్రైవర్లు నిర్భయంతరంగా తమ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజల రవాణా సౌకర్యాన్ని నిరంతరంగా కొనసాగించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.ప్రస్తుత పరిస్థితుల్లో బస్సుల ప్రయాణానికి ఎలాంటి అడ్డంకులు సృష్టించినా, మార్గమధ్యంలో బస్సులను ఆపినా, డ్రైవర్లపై దాడులకు పాల్పడినా వాటిని చట్టవిరుద్ధంగా పరిగణించి సంబంధిత వ్యక్తులపై నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా రవాణా సేవలను భంగం కలిగించడం సహించబోమని స్పష్టం చేశారు.

అలాగే ఉద్దేశపూర్వకంగా అల్లర్లు సృష్టించడం, ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆస్తులకు నష్టం కలిగించడం, అధికారులపై దాడులు చేయడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కూడా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, వదంతులు వ్యాప్తి చేసే వారిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమ్మెలో పాల్గొనే కార్మికులు మరియు ప్రజలు పరస్పర గౌరవంతో వ్యవహరించి ఎలాంటి ఉద్రిక్తతలకు తావు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల శాంతి భద్రతలను కాపాడటంలో పోలీస్ శాఖకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

## నూతన డాక్టర్ సెల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ గీత కి పూలే అంబేడ్కర్ జాతర ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)
నారాయణపేట జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ గీత మేడం గారికి అభినందనలు తెలిపిన నారాయణపేట పూలే అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ గీత మేడం గారికి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో 4 వ పూలే అంబేద్కర్ జాతర అధ్యక్షుడు యు. మహేష్ చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ చేయూత స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి టి .మాధవ్ ప్రజా కళా మండలి జిల్లా అధ్యక్షుడు రమేష్ చేయూత స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షుడు సోఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమ్మె బాట

### బస్సులు బంద్ ప్రయాణికులకు ఇబ్బందులు



కల్వకుర్తి, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి ) :
తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు బుధవారం సమ్మె బాట పట్టారు. ప్రభుత్వంతో నిర్వహించిన చర్చలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, మంగళవారం అర్ధరాత్రి నుంచే కార్మికులు తమ విధులను బహిష్కరించారు. దీంతో బస్సులన్నీ డిపోలకే పరిమితం అయ్యాయి.ఈ సమ్మె కారణంగా కల్వకుర్తి డిపోలో ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. కార్మిక సమస్యలను పరిష్కరించాలని తెల్లవారుజాము నుండే డిపోల ముందు బంద్ పాటించారు. డిపోలో పలు గ్రామాల బస్సు సర్వీసులు నిలిచిపోవడంతో ఉదయం నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరిస్థితిని అదుపులో ఉంచడానికి ప్రభుత్వం బస్ డిపో వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసింది. కల్వకుర్తి డిపోలో 98 బస్సులు డిపోకే పరిమితం కాగా, సుమారు 260 మంది ఉద్యోగులు ఆందోళనలో పాల్గొన్నారు. డిపో గేట్ల ముందు బైఠాయించిన కార్మికులు, విధులకు వచ్చే కాంట్రాక్టు ఉద్యోగులను అడ్డుకున్నారు. ముఖ్యంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, పెండింగ్లో ఉన్న పే-స్కేల్ను అమలు చేయడం, యూనియన్లను పునరుద్ధరించడం వంటి 32 ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కొండనాగుల డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొందండి

- కళాశాల ప్రిన్సిపల్ పరంగి రవి
- కళాశాలలో చేరాలని జోరుగా ప్రచారం

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం కొండనాల గ్రామం లోని శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు, ఇంటర్ ఉత్తీర్ణత అయిన విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి కోరారు. ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు బుధవారం 2026- 2027 విద్యా సంవత్సరానికి తమ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని సిబ్బందితో కలిసి ప్రచార కార్యక్రమం జోరుగా నిర్వహించారు. అదేవిధంగా బల్మూరు మండలంలోని సంబంధిత ప్రజా ప్రతినిధులు సర్పంచ్లతో తమ విద్యార్థులను కళాశాలలో చేర్పించే విధంగా సహాయ సహకారాలు అందించాలని ప్రిన్సిపల్ రవి కోరారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత గ్రామ సర్పంచ్ కె శిరీష మాజీ సర్పంచ్ కె శివ వార్డు సభ్యులు అనంతవరం గ్రామ ఉపసర్పంచ్ శివశంకర్, దోస్ కోఆర్డినేటర్ బి జాన్ బాబు, అధ్యాపకులు డాక్టర్ ఆర్ వెంకటయ్య డాక్టర్ జి లక్ష్మణ్ గౌడ్, ఆధ్యాపకేతర సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ వి నరసింహ రావు జూనియర్ అసిస్టెంట్ ఎస్ ఆనంద్ రికార్డ్ అసిస్టెంట్ బి నర్సింహులు తదితరులు పాల్గొన్నార

# ఎన్.ఈ.ఈ.టి పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**-కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**- విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పకడ్బందీ నిర్వహణపై దృష్టి**




మహబూబ్‌నగర్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి బ్యూరో): జిల్లాలో మే 3న నిర్వహించనున్న జాతీయ స్థాయి మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ యూజీ ను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.
ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మే 3న మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ప్రతి కేంద్రంలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సరైన బెంచీలు, ఫ్యాన్లు, తగిన వెలుతురు వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు.పరీక్ష ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరిచే ప్రక్రియలో అత్యంత జాగ్రత్తలు పాటించాలని, ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ముందుగానే నియమించుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే అభ్యర్థులను కచ్చితంగా తనిఖీ చేయాలని, అనుమతి లేని వస్తువులను లోనికి అనుమతించవద్దని తెలిపారు. కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, ఒక కిలోమీటర్ పరిధిలో అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టి ఎన్.ఈ.ఈ.టి పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఆర్వో రావ్ రెడ్డి, జెడ్పీ సీఈఓ వెంకట రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా నోడల్ అధికారి వై. సురేందర్, ఎన్ఐసీ అధికారి బి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల్ని నరికి పారేసిన నల్లచౌక్కా రాజకీయం...

## ట్రస్ట్ భూమిపై అర్ధరాత్రి అక్రమ నిర్మాణ రగడ!"

**జడ్చర్ల, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి**

జడ్చర్ల పట్టణంలో నిబంధనలను తుంగలో తొక్కుతూ, చట్టాలను చీల్చి పారేస్తూ, పట్టణ ప్రజా ఆస్తిని వ్యక్తిగత ఆస్తిగా మార్చుకునే కుట్రపూరిత చర్యలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నల్ల చౌక్కా చాటున రాజకీయ, ప్రభావవంతమైన వర్గాల మద్దతుతో భార్య పేరు మీద 400 గజాల విలువైన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, అది కూడా ట్రస్ట్ బైలా మరియు అధికారిక లేఔట్‌కు విరుద్ధంగా జరగడం అనేది ఒక ప్రణాళికాబద్ధమైన అవినీతి వ్యవస్థను బట్టబయలు చేస్తున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీకి కేటాయించబడిన స్థలం అని రికార్డుల్లో స్పష్టంగా ఉన్నప్పటికీ, అదే స్థలాన్ని వ్యక్తిగతంగా మార్చుకొని రిజిస్ట్రేషన్ చేయడం పట్ల పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, ఈ ఇంటి నిర్మాణ కార్యకలాపాలు పగటి వేళల్లో కన్నా అర్ధరాత్రి సమయంలో వేగంగా కొనసాగడం, ఈ నిర్మాణ పనులు పలు అనుమానాలకు కారణమవుతున్నది. "ఉదయించే భాస్కరుడు" అనే పేరుతో ఉన్న ఈ నల్ల చౌక్కా వ్యవహారం ఉదయం వెలుగులో కాకుండా చీకటి రాజ్యంలో వేగంగా ముందుకు సాగడం వెనుక గల అసలు ఉద్దేశ్యం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ట్రస్ట్ భూముల విషయంలో ఇప్పటికే అనేక వివాదాలు నెలకొన్న ఈ సమయంలో, ఈ తాజా ఘటన మరింత చర్చనీయాంశంగా మారింది. ట్రస్ట్ సభ్యులు, ముఖ్యంగా ట్రస్ట్ కన్వీనర్ ఇప్పటికైనా మీడియా ముందుకు వచ్చి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బైలా నిబంధనలు ఏమిటి, ఈ స్థలం ఎలా రిజిస్ట్రేషన్ అయింది, అధికారిక అనుమతులు ఎవరెవరు ఇచ్చారు, అనే కీలక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ట్రస్ట్ ప్రతినిధులపై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింతగా పెంచుతోంది. మరోవైపు జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం సేకరించిన లేఔట్ కాపీలో సదరు ఉదయించే భాస్కరుడు నిర్మించే స్థలం స్పష్టంగా గ్రామపంచాయతీకి కేటాయించిన పార్కు స్థలంగా ఉన్నది. లేఔట్, ట్రస్ట్ నిబంధనలు ఉన్నప్పటికీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎలా పూర్తయ్యిందనే ప్రశ్నలకు సమాధానాలు లేవు. ఇది కేవలం ఒక పరిపాలనా లోపం కాకుండా, అవినీతి మూలాలను సూచించే ఘటనగా స్థానిక ప్రజానీకం భావిస్తున్నారు. చట్టపరమైన వ్యవస్థను తమ అవసరాలకు అనుగుణంగా వంచించుకునే ఈ విధమైన చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ముప్పుగా నిలుస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాలు కలిసి ఈ అంశంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కనీసం ఇప్పటికైనా ట్రస్ట్ కన్వీనర్ స్పందించి అనుమానాలను పటాపంచలు చేస్తూ బైలా నిబంధనలతో మీడియా సమావేశం నిర్వహించి ఈ ఆరోపణలకు అడ్డుకట్ట వేస్తారా, లేదంటే ఉదయించే భాస్కరుని కాపాడే అడుగులు ముందుకేసి, సమస్యను మరింత జటిలం చేస్తారని స్థానిక ప్రజానీకం ఎదురుచూస్తున్నది.



## బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీ మల్లు రవి.

**గోపాలపేట ఏప్రిల్ 22.**

వనపర్తి, నాగర్ కర్నూలు జిల్లాల్లో లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలు ప్రశంసనీయం అని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి ప్రశంసించారు. బుధవారం గోపాల్పేట మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ను ఎంపీ మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.
వీరితోపాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం రవీంద్రబాబు, మాజీ ఆర్ఎం సత్యనారాయణ, నూతన ఆర్ఎం వెంకటేశ్వర్లు ఉన్నారు. ప్రారంభోత్సవం అనంతరం ఎంపీ మల్లురవి మాట్లాడుతూ బుద్ధారం గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 694వ బ్రాంచ్ ను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. బ్యాంకులు రైతులకు, ఎంఎస్ఎమ్ఈలకు ప్రాధాన్యతగా రుణాలు ఇవ్వాలని తద్వారా ఎంతమందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. బ్యాంకులో నుంచి రుణాలు పొందిన వారు కూడా సకాలంలో వాటిని తిరిగి చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి కూడా సహకరించాలని సూచించారు.

## పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- మద్దతు ధరతో పాటు బోనస్ -- రైతులకు లాభదాయకం**



**మహమ్మదాబాద్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి ):**
రైతులు మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వానికి తమ పంటను విక్రయించే విధంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాయత్రీ దేవి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని మద్దతు ధరతో పాటు అదనపు లాభాలు పొందాలని సూచించారు. సన్న వరి ధాన్యానికి రూ.500 బోనస్‌తో పాటు మంచి ధర లభిస్తుందని తెలిపారు. ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369 ధర నిర్ణయించబడినట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.ఎం. నారాయణ, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఈసా, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ గోవర్ధన్, తిరుమలరెడ్డి, సంజీవరెడ్డి, బి. రాజు, లక్ష్మీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు చిన్నా రెడ్డి, మాదవులు, అంజిలయ్యతో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సాగర్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



**గండీడ్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**
సాగర్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు ఓఆర్ఎస్ (రాఠా) ప్యాకెట్లను గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ సంజీవరెడ్డి, ఆశా వర్కర్ మల్లికార్జునమ్మ, సీనియర్ మేటి జోగు రాములు తదితరులు పాల్గొన్నారు.
వేసవికాలంలో పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల కారణంగా కూలీలు అలసటకు గురవుతున్న నేపథ్యంలో, వారికి తక్షణ ఉపశమనం కలిగించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తున్నామని సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ ప్యాకెట్లు శరీరంలో నీటి లోపాన్ని తగ్గించడంతో పాటు శక్తిని పునరుద్ధరించడంలో సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు.
గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల ఆరోగ్యం కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన చటమోని బాలకృష్ణ (42) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం హైదరాబాద్ నుండి బస్సులో రావాల్సిన తన కూతురిని బస్సుల బంద్ కారణంగా తానే తీసుకువచ్చేందుకు బైక్ పై నాగర్ కర్నూల్ నుంచి హైదరాబాదుకువెళ్తుండగా వెల్దండ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో మృతుడు బాలకృష్ణ అక్కడికక్కడే మరణించాడు.మృతునికి భార్య,ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

31